జనం వార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# మెడల్స్ ఎత్తుకెళ్లిన నక్వీ మెడలు వంచిన బీసీసీఐ




ఆసియా టైటిల్‌ను గెలిచినా ట్రోఫీతోపాటు మెడల్స్.. ఇంకా టీమ్ఇండియా చేతికి రాలేదు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఏసీసీ చీఫ్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్న మోసిన్ నక్వీ చేతుల మీదుగా వాటిని తీసుకొనేందుకు భారత క్రికెటర్లు నిరాకరించారు. దీంతో ట్రోఫీ, మెడల్స్‌ను తనతోపాటు నక్వీ తీసుకెళ్లిపోయారు. దీనిపై బీసీసీఐ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏసీసీ సర్వసభ్య సమావేశంలోనూ ఘాటుగానే స్పందించింది. కానీ నక్వీ.. ట్రోఫీ, మెడల్స్‌ను భారత క్రికెట్ బోర్డుకు అప్పగించకుండా, టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన ఆఫీసుకు వచ్చి వాటిని తీసుకోవాలని మొదట మెలికపెట్టినట్లు సమాచారం. దీంతో ఈ విషయాన్ని ఐసీసీ దృష్టికి.. బీసీసీఐ తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. అలాగే ట్రోఫీ చౌర్యం, నియమాల ఉల్లంఘన నేపథ్యంలో నక్వీని ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ పదవి నుంచి తొలగించి, అతడిపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐ.. ఐసీసీ మీద ఒత్తిడి తెచ్చింది. దీంతో జరగబోయే పరిమాణాలకు బెదిరి.. నక్వీ ఆసియా ట్రోఫీని యూఏఈ బోర్డుకు అందించినట్లు వార్తలు వస్తున్నాయి! అయితే వాటిని ఆ బోర్డు టీమ్ఇండియాకు ఎలా అందించనుందనే విషయమై ఇప్పటి వరకైతే అధికారిక ప్రకటన వెలువడలేదు. మంగళవారం వర్చువల్‌గా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో బీసీసీఐ ప్రతినిధులు రాజీవ్ శుక్లా, ఆశిష్ షెలార్.. నక్వీని ప్రశ్నించారు. టోర్నీలో విజేతగా నిలిచిన టీమ్ఇండి యాకు ఆసియా టోర్నీకప్ చెందుతుందని, అది ఏ వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత ఆస్తి కాదని బీసీసీఐ ప్రతినిధులు గట్టిగా వాదించారని అధికార వర్గాలు ధ్రువీకరించాయి.







# ఆసియా కప్ ఫైనల్ ఎఫెక్ట్..

## పాక్ క్రికెటర్లకు ఇక నో పర్మిషన్



ఆసియా కప్ ఫైనల్‌కు చేరిన పాకిస్థాన్‌కు భారత్ చేతిలో పరాభవం ఎదురైంది. తొలిసారి ఇరు జట్లూ ఫైనల్‌లో తలపడిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా, ఒకే ఎడిషన్‌లో భారత్‌తో ఆడిన మూడు మ్యాచుల్లోనూ పాక్ ఓడింది. దీంతో స్వదేశంలోనే ఆ జట్టుపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. తాజాగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి విదేశీ క్రికెట్ లీగుల్లో పాల్గొనేందుకు పాక్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం లేదు. అందుకోసం 'నో అబ్జక్షన్ సర్టిఫికెట్'ను జారీ చేయకూడదని భావిస్తోంది. సాధారణంగా ఏదైనా విదేశీ లీగుల్లో ఆడాలంటే ప్లేయర్లు తమ బోర్డుల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాలి. భారత్ చేతిలో వరుస ఓటములతోపాటు ఆసియా కప్ చేజారడంతో పీసీబీ ఆగ్రహంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్‌వోసీల జారీపై పీసీబీ సీవోవో సుమైర్ అహ్మద్ కీలక ప్రకటన జారీ చేసినట్లు తెలుస్తోంది.

### ఆ నిర్ణయం నష్టమే..

ఇప్పటికే పాకిస్థాన్ క్రికెట్ పతనావస్థ దశలో ఉంది. స్వదేశంలో మౌలిక వసతులు కూడా తక్కువగానే ఉంటాయి. విదేశీ లీగుల్లో ఆడకపోతే ఆటపరంగానే కాకుండా ఆర్థికంగానూ పాక్ ప్లేయర్లకు దెబ్బ తగిలే అవకాశం ఉంది. పీసీబీ నుంచి వచ్చే ఆదాయం అంతగా ఉండదు. అదే విదేశీ టీ20 లీగుల్లో ఆడటం వల్ల పెద్ద మొత్తంలో సంపాదన వస్తుంది. మరోవైపు విదేశీ కోచ్‌లు, విదేశీ పిచ్‌లపై ఆడే అవకాశం ప్లేయర్లకు వస్తుంది. ఆసియా కప్‌లో ఫైనల్‌కు రావడానికి ఇదీ ఓ రకమైన కారణమే. కానీ, పాక్ బోర్డు మాత్రం అలా ఆడటం వల్ల నిలకడ లోపిస్తుందనే ఉద్దేశంలో ఉంది. అందుకే, తమ ప్లేయర్లకు అనుమతిచ్చే దానిపై కఠిన నిర్ణయం తీసుకున్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి.







# టీ20 ర్యాంకింగ్స్‌లో

# అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ రేటింగ్స్



టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అభిషేక్? వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్‌లో ఈ ఫార్మాట్‌లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్ కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్?లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్? సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఆసియా కప్?లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్‌కు చేరుకున్నాడు. బౌలింగ్ విషయానికొస్తే, టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్ ప్లేస్‌లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్?లో 17 వికెట్లతో టాప్‌లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్‌తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్‌లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్‌తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్?ల్లో 200.00 స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్‌లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్‌తో 6 ఇన్నింగ్స్‌ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్?లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్?తో భారత్?ను విజేతగా నిలిపాడు.







# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

## క్లారిటీ ఇచ్చిన ఆర్‌బీఐ

యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు విధించే ప్రణాళికలు లేవని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. యూపీఐ ప్లాట్‌ఫాంల లావాదేవీలకు ఫీజు వసూలు చేసే అంశాన్ని తాము పరిశీలించడం లేదని, వినియోగదా రులకు ఇది ఉచితంగానే కొనసాగుతుందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టంచేశారు. డిజిటల్ చెల్లింపులకు అదనపు ఛార్జీలు విధించడంపై వచ్చిన సందేహాలను ఆయన తిప్పికొట్టారు. ద్రవ్య విధాన సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుత విధానంలో యూపీఐ పూర్తిగా ఉచితంగానే ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్బీఐ కలిసి యూపీఐని 'జీరో కాస్ట్' ప్లాట్‌ఫారంగా కొనసాగించాలనే దృఢ వైఖరిని గవర్నర్ వ్యాఖ్యలు మరోసారి బలపరిచాయి. యూపీఐ లావాదేవీలు కొత్త రికార్డులు సృష్టిస్తున్న ఈ సమయంలో ఆర్‌బీఐ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ పేమెంట్స్ మార్కెట్‌గా భారత్ స్థానం మరింత బలపడుతోందన్నారు.







PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com